e ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ సోమవారం 06-04-2026 సంపుటి : 1 సంచిక :290 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## దక్షిణాది రాష్ట్రాలు లోక్‌సభ సీట్లు కోల్పోతాయనడం అవాస్తవం - మోదీ



2లో..

- జనాభా నియంత్రణ పాటించడం వల్ల భవిష్యత్తులో నియోజకవర్గాల పునర్విభజన జరిగినప్పుడు, దక్షిణాది రాష్ట్రాలు లోక్‌సభ సీట్లను కోల్పోతాయన్న ప్రచారంలో నిజం లేదని మోదీ స్పష్టం చేశారు.
- ఇవి కేవలం భయాందోళనలు సృష్టించేందుకు చేస్తున్న అవాస్తవాలని ఆయన కొట్టిపారేశారు.
- కేరళలో ఎల్‌డీఎఫ్ ప్రభుత్వ పాలన ముగిసిపోతుందని, రాబోయే ఎన్నికల్లో భాజపా నేతృత్వంలోని ఎన్డీయే అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.



## భారత్ వస్తున్న ఇరాన్ చమురు నౌక చైనాకు మళ్లింపు..

### అసలు కారణం ఇదే

ఇరాన్ ముడిచమురును మనదేశానికి తీసుకువస్తున్న ఒక నౌక, ప్రయాణం మధ్యలో రూట్ మార్చి చైనా (జష్ట్రఉఖు)కు వెళ్తోందని వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ గమ్యస్థానం మారడానికి చెల్లింపులు కారణమని వాటి సారాంశం. దీనిపై తాజాగా భారత పెట్రోలియం, నేచురల్ గ్యాస్ మంత్రిత్వ శాఖ స్పందించింది. నౌక దారి మళ్లడానికి చెల్లింపులు కారణం కాదని స్పష్టం చేసింది. చమురు వాణిజ్యం ఎలా జరుగుతుందో తెలియకుండానే కొందరు ఆరోపణలు చేస్తున్నారని పేర్కొంది. నిర్వహణపరమైన సౌలభ్యాలు, ట్రేడ్ ఆప్టిమైజేషన్‌లో భాగంగా కొన్నిసార్లు నౌకలు గమ్యస్థానాలు మార్చుకుంటాయని వివరించింది.

కాగా.. భారత్‌కు రావాల్సిన ఇరాన్ ముడి చమురు ట్యాంకర్ 'పింగ్ షున్' తన గమ్యస్థానాన్ని మార్చుకొని చైనా వైపు వెళుతున్నట్లు షిప్ ట్రాకింగ్ వెబ్‌సైట్ కెప్లర్ పేర్కొన్న సంగతి తెలిసిందే. పేజి 2లో ▶

## సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో భారీగా గంజాయి స్వాధీనం




సికింద్రాబాద్: సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో భారీగా గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. రూ.50 లక్షల విలువైన గంజాయితోపాటు, రూ.72,500 నగదును రైల్వే పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గంజాయి విక్రయానికి యత్నించిన నలుగురిని అరెస్టు చేశారు. తుని నుంచి రైలులో హైదరాబాద్, ముంబయికి గంజాయి సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు.

## రాజ్యాంగ సంస్థలు స్వతంత్రంగా పనిచేయాలి: జస్టిస్ బీవీ నాగరత్న




2లో..


## నీటి సంరక్షణకు 100 రోజుల యాక్షన్ ప్లాన్

- నీటి సంరక్షణ - జలవనరుల పరిరక్షణ అంశాలే అజెండాగా 100 రోజుల కార్యాచరణను ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు.
- 'నీటి భద్రత- సాగునీటి సంఘాల బాధ్యత' పేరుతో ఏప్రిల్ 6 నుంచి జులై 14వ తేదీ వరకు ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టనుంది.
- సోమవారం తాడిపత్రి నియోజకవర్గం యాడికిలో జరిగే కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొననున్నారు.

నీటి పారుదల, అటవీ, పంచాయతీరాజ్, వ్యవసాయ, పశు సంవర్ధక శాఖల సమన్వయంతో 'నీటి భద్రత-సాగునీటి సంఘాల బాధ్యత' కార్యక్రమం చేపట్టాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఏప్రిల్ 6 నుంచి ఏప్రిల్ 15 తేదీ వరకు పనుల గుర్తింపు కార్యక్రమాలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఏప్రిల్ 16 నుంచి 20వ తేదీ వరకు గుర్తించిన పనులకు పరిపాలనా అనుమతులు ఇవ్వాలని, ఏప్రిల్ 21 నుంచి జులై 9వ తేదీ వరకు పనులను చేపట్టాలని ఆదేశించారు. జులై 10 నుంచి 14 వరకు.. పూర్తి చేసిన పనులకు సంబంధించిన నివేదికలను సమర్పించాలని సూచించారు. సాగునీటి



సంఘాలే కేంద్రీకృతంగా ఈ కార్యక్రమాలు అమలు చేసేలా ప్రణాళికలు రూపొందించారు. రాష్ట్రంలోని 60 వేల మంది సాగునీటి సంఘాల సభ్యులకు కీలక బాధ్యతలు అప్పగించారు.



## దేశానికి ఫ్యూచర్ సిటీ అమరావతి

- పార్లమెంటులో అమరావతికి చట్టబద్ధత
- అమరావతి ఏపీ ఆత్మ, గుండెకాయ
- రాష్ట్ర ప్రయోజనాలపై వైసీపీ కుట్రలు
- ప్రధాని మోదీకి ముఖ్యమంత్రి కృతజ్ఞతలు
- 2028 నాటికి రాజధాని ప్రధాన పనులు పూర్తి

ఒక్క వైసీపీ మినహా దేశంలోని అన్ని పార్టీలు ఏపీ రాజధాని అమరావతికి అండగా నిలిచాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. పార్లమెంటు ఉభయ సభల్లో అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు పలికాయని, కేవలం వైసీపీ ఎంపీలు మాత్రమే వ్యతిరేకించి వాకౌట్ చేశారని ఆయన విమర్శించారు. శనివారం క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రాజధాని ఆవిర్భావం, వైసీపీ కుట్రలు, పునర్నిర్మాణంపై సీఎం వివరించారు. పేజి 2లో ▶

## భోగాపురం విమానాశ్రయం క్రెడిట్ చోరీకి వైకాపా ప్రయత్నం



భోగాపురం విమానాశ్రయం క్రెడిట్ చోరీకి వైకాపా ప్రయత్నం చేస్తోందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ విమర్శించారు. భోగాపురం ఎయిర్‌పోర్టు ఎవరి హయాంలో కార్యరూపం దాల్చిందో బొత్సకు తెలుసన్నారు. విశాఖలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. భోగాపురం ఎయిర్‌పోర్డుకు కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు హయాంలో భూమిపూజ జరిగిందని,

## రాజధానికి భూములిచ్చిన రైతులను అవమానిస్తారా?



రాజధానిపై ఏం మాట్లాడుతున్నారో వైకాపా అధినేత జగన్‌కు కనీసం అర్థమవుతుందా? అని మంత్రి కొలుసు పార్థసారథి ప్రశ్నించారు. సీఎం చంద్రబాబుపై ప్రజలకు అపార నమ్మకం ఉందన్నారు. ఆ నమ్మకంతోనే రైతులు రాజధానికి స్వచ్ఛందంగా భూమిలిచ్చారని పేర్కొన్నారు. "రాజధానికి భూములిచ్చిన రైతులను అవమానిస్తారా..?. రాబోయే రోజుల్లో వైకాపాకు ప్రజలు

## ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక వాయిదా

- పౌగ్వాదం: ఓటింగ్ ప్రక్రియలో (చేతులు ఎత్తే క్రమంలో) నిబంధనల విషయంలో ఎమ్మెల్యే బొజ్జు, కాంగ్రెస్ కౌన్సిలర్లు అధికారులతో వాగ్వాదానికి దిగారు. అనంతరం ఎమ్మెల్యే సమావేశం నుండి బయటకు వెళ్ళిపోయారు.

## సీఐడీ విచారణకు హాజరైన ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి



2లో..

## అమరావతిపై కడుపు మంటతోనే జగన్ కొత్త నాటకం



అమరావతితో పాటు సీఆర్‌డీఏ పరిధి మొత్తం అభివృద్ధి జరుగుతుందని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అన్నారు. జగన్ 3 ముక్కలాట నాటకం అయిపోయిందని.. మావిగన్ మొదలైందని ఎద్దేవా చేశారు. స్పష్టంగా జీవో ఇచ్చినా.. సరిగా చూడకుండా మాట్లాడతారా? అని ప్రశ్నించారు. సీఆర్‌డీఏ చట్టాన్ని రద్దు చేసే ప్రయత్నం చేశారా.. లేదా? అని నిలదీశారు.వైకాపా హయాంలో ఏపీసీఆర్‌డీఏ అక్కర్లేదని జగన్ బిల్లు ఎందుకు పెట్టారన్నారు. "జగన్ ఎన్ని నాటకాలాడినా ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరు. అమరావతిపై ఉన్న కడుపు మంటతోనే కొత్త నాటకం ఆడుతున్నారు.

## గజ్వేల్ ఘటన..

### రేవంత్‌రెడ్డి ఆదేశాలతోనే: హరీశ్



2లో..

ఘటన: గజ్వేల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోకి కాంగ్రెస్ డీసీసీ అధ్యక్షురాలు, పార్టీ శ్రేణులు ర్యాలీగా ప్రవేశించారు.

# సంపాదకీయం

## మావిగన్.. మారీచ!

'ఊరందరిదీ ఒక దారి అయితే ఉలిపి కట్టెది మరో దారి' అని అంటారు. అమరావతిని మాత్రమే ఆంధ్రప్రదేశ్ రాజధానిగా నిర్ణయిస్తూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బిల్లును కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అన్ని రాజకీయ పార్టీలూ ఏకాభిప్రాయంతో ఆమోదించగా, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్రతిపక్ష పార్టీ వైసీపీ మాత్రం వ్యతిరేకించడం ఈ సామెతను గుర్తుచేస్తున్నది. రాష్ట్రం ఏర్పడిన 12 ఏళ్ల తర్వాత మా రాజధాని ఇది అని అధికారికంగా చెప్పుకోవలసి రావడమే దౌర్భాగ్యం అనుకుంటే సదరు బిల్లును కూడా వ్యతిరేకించడాన్ని ఏమనుకోవాలి? పిచ్చికి మందు ఉంటుంది గానీ అసూయ, ద్వేషాలకు మందు ఉండదు. రాష్ట్ర రాజధానిగా అమరావతిని నిర్ణయిస్తూ లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందుతున్న సమయంలోనే తాను మళ్లీ అధికారంలోకి వస్తే రాజధానిని మారుస్తానని ప్రకటించడంతో పాటు మచిలీపట్నం --విజయవాడ--గుంటూరును కలిపి 'మావిగన్' పేరిట రాజధానిని ఏర్పాటు చేసుకోవచ్చునని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేసిన ప్రకటనతో రాష్ట్ర ప్రజలే కాకుండా వైసీపీ నాయకులు కూడా నిర్ఘాంతపోయారు. అమరావతి అనే పేరు ఉచ్చరించడానికి కూడా జగన్‌రెడ్డి ఎందుకు ఇష్టపడటం లేదో తెలియదు. అమరావతిలో మౌలిక సదుపాయాలు కల్పించడానికి రెండు లక్షల కోట్ల రూపాయలు అవసరమని, అంత డబ్బును ఒకేచోట ఖర్చు చేస్తే మిగతా ప్రాంతాల పరిస్థితి ఏమిటని ఆయన పాత పాటనే అందుకున్నారు. అమరావతి నిర్మాణానికి రాష్ట్ర బడ్జెట్ నుంచి ఒక్క రూపాయి కూడా కేటాయించడం లేదు. రైతులు ఉదారంగా ఇచ్చిన భూములను అభివృద్ధి చేసి విక్రయించడం ద్వారా వచ్చిన డబ్బుతోనే మౌలిక సదుపాయాలు, నిర్మాణాలు చేపడుతున్నారు. అమరావతి అనేది సెల్ఫ్ సస్టెయినబుల్ ప్రాజెక్టు అని తెలిసి కూడా గతంలో చేసిన దుష్ప్రచారాన్ని జగన్‌రెడ్డి మళ్లీ మొదలుపెట్టారు. ఇలాంటి అసంబద్ధ ఆలోచనలు, నిర్ణయాలు, చర్యల వల్ల గత ఎన్నికల్లో చావుదెబ్బ తిన్నప్పటికీ తమ నాయకుడి వైఖరిలో మార్పు రాకపోవడాన్ని వైసీపీకి, జగన్‌కు మద్దతుగా నిలుస్తున్న బుద్ధిజీవులు కూడా జీర్ణించుకోలేకపోతున్నారు. గతంలో జరిగిందేదో జరిగిపోయింది, ఇకనైనా రాజధాని గురించి మాట్లాడకపోవడం మంచిది అని పలువురు సలహాలు కూడా ఇస్తున్నారు. అయినా ఇవేవీ పట్టని జగన్‌రెడ్డి ఇప్పుడు మూడు రాజధానులను పక్కనపెట్టి 'మావిగన్' అనే కొత్త పేరును తెరపైకి తెచ్చారు. ఈ పేరు చెబుతున్నప్పుడు ఆయన స్వరంలో అంతులేని వెటకారం ధ్వనించింది. అమరావతి విషయంలో జగన్‌రెడ్డి వైఖరి వెల్లడి అయిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు అదృష్టవంతుడు అని మరోమారు రుజువైంది. జగన్‌రెడ్డి వంటి వ్యక్తి రాజకీయ ప్రత్యర్థిగా ఉండటాన్ని మించిన అదృష్టం ఏముంటుంది? 2024 ఎన్నికల్లో చంద్రబాబు బంపర్ మెజారిటీతో అధికారంలోకి రావడానికి కారణం ఏమిటి? తెలుగుదేశం--జనసేన--బీజేపీ ఒక కూటమిగా ఏర్పడటమా? లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్రా? చంద్రబాబు జైలుకు వెళ్లడమా? లేక చంద్రబాబు రాజకీయ వ్యూహాలా?

ఇవేవీ కావు-- అప్పుడు ముఖ్యమంత్రిగా ఉండిన జగన్మోహన్‌రెడ్డి ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒక ముఖ్యమంత్రి ఎలా వ్యవహరించకూడదో అలా వ్యవహరిస్తూ అరాచకాలను పెంచి పోషించడం ద్వారా చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేశారు. 2019కి పూర్వం జగన్‌రెడ్డి ఎలాంటి వారో, ఆయన నైజం ఎటువంటిదో ప్రజలకు తెలియదు. దివంగత రాజశేఖరరెడ్డి కుమారుడిగా ఆయనను అభిమానించారు. జగన్‌రెడ్డిలో రాజశేఖరరెడ్డిని చూసుకున్నారు. ఈ కారణంగానే 2019 ఎన్నికల్లో 151 సీట్ల భారీ మెజారిటీని జగన్‌రెడ్డికి కట్టబెట్టారు. ఇక అప్పటి నుంచి జగన్‌రెడ్డి నిజస్వరూపం వెల్లడవుతూ వచ్చింది. ప్రజలకు ఆయన ఏమిటో బోధపడింది. కక్షలు, కార్పణ్యాలు, అసూయా ద్వేషాలతో ఐదేళ్లపాటు సాగించిన పాలనతో ప్రజలకు తత్వం బోధపడింది. ఫలితమే బంపర్ మెజారిటీతో కూటమి అధికారంలోకి వచ్చింది. సరే జరిగిపోయిందేదో జరిగిపోయింది అని ఎన్నికల్లో ఓడిపోయిన పార్టీలు ఆత్మపరిశీలనకు ఉపక్రమిస్తాయి. తప్పు ఎక్కడ జరిగిందో గుర్తించి దిద్దుబాటు చర్యలు తీసుకుంటాయి. సదరు పొరపాటు మళ్లీ జరగబోదని ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తాయి. జగన్‌రెడ్డి ఈ ప్రాథమిక సూత్రాన్ని కూడా పట్టించుకోవడం లేదు. రాజకీయాల్లో అయినా, మరెందులో అయినా వైఫల్యాలను గుణపాఠాలుగా మలచుకొని ఎదగడానికి ప్రయత్నించడం సహజం. అయితే తాను అనుకున్నదే నిజమని నమ్మే జగన్‌రెడ్డి మరో అభిప్రాయం వినడానికే ఇష్టపడరు. ఈ క్రమంలో హైహై నాయకా అనే భజనపరులే ఆయన చుట్టూ ఏర్పడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజా వ్యతిరేకత ఆయన దృష్టికి వెళ్లకుండా పరదాలు కప్పారు. 2019 ఎన్నికలతో పోలిస్తే ప్రజల్లో జగన్‌కు మద్దతు పెరిగిందని నమ్మబలికారు. 2019లో దాదాపు యాభై శాతం ఓట్లతో అధికారంలోకి వచ్చిన జగన్ బలం 55 శాతం దాటిందని తాము భ్రమించడమే కాకుండా జగన్‌రెడ్డిలోనూ భ్రమలు కల్పించారు. ప్రజలకు డబ్బు పంచితే గంపగుత్తగా ఓట్లు పడతాయని కాకి లెక్కలు వేసుకున్నారు. ఈ భజన బృందం మాటలు నమ్మిన జగన్‌రెడ్డి 'వై నాట్ 175' అనే నినాదాన్ని ఎత్తుకున్నారు. ఎన్నికల ఫలితాల తర్వాత డామిట్ కథ అడ్డం తిరిగింది అని తెలిసి కూడా నెపాన్ని ఈవీఎంలపై తోసే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తికావస్తోంది. ఇంకేముందీ ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని, మూడేళ్లు కళ్లు మూసుకుంటే జగన్‌రెడ్డి మళ్లీ అధికారంలోకి వస్తారని చిడతలు కొట్టడం మొదలెట్టారు. జగన్ పర్యటనల సందర్భంగా కృత్రిమ హడావిడికి రూపకల్పన చేస్తున్నారు. ఎన్నికల్లో తమను ప్రజలు ఎందుకు తిరస్కరించారో తెలుసుకొనే ప్రయత్నం చేయకపోగా తాము మళ్లీ అధికారంలోకి వస్తే తమ పాలన మరింత భయానకంగా ఉంటుందని ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం మొదలెట్టారు.

అధికారంలో ఉన్నప్పుడు చేసిన అరాచకాలను ప్రజలు మరచిపోకుండా శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారు. రప్పా రప్పా అంటూ కత్తులు, గొడ్డళ్లు చేపట్టి స్వైరవిహారం చేస్తున్నారు. ఈ చర్యలేవీ 2029లో అధికారంలోకి రావడానికి ఉపయోగపడవని తెలుసుకొనే ప్రయత్నం చేయడంలేదు. తద్వారా 2029లో కూడా మళ్లీ ప్రతిపక్షంలోనే కొనసాగడానికి దారులు వేసుకుంటున్నారు. జగన్‌రెడ్డి పందిని చూపి నంది అంటే అదే నిజమని, నందిని చూపి పంది అంటే కూడా అది నిజమని నమ్మేవాళ్లు వైసీపీలో పుష్కలంగా ఉన్నారు. ఆ పార్టీలో సొంత బుర్ర వాడుతున్న వాళ్ల సంఖ్య తగ్గిపోతోంది. వైసీపీ నాయకులకు తోడుగా పేటీఎం బ్యాచ్ ఉండనే ఉంది. జగన్‌రెడ్డి తాడేపల్లిలో ప్యాలెస్ కట్టుకుంటే అదే రాజధాని అని ప్రచారం చేశారు. ఛ ఛ అదేమీ కాదు.. మూడు రాజధానులు అంటే ఎగిరి గంతేశారు. ఇప్పుడు అది కూడా కాదు 'మావిగన్' అంటే ఆనందంతో కేరింతలు కొడుతున్నారు. మెడకాయ మీద తలకాయ-- ఆ తలకాయలో ఇంత గుజ్జు ఉన్న ఎవరైనా 'మావిగన్' అని జగన్‌రెడ్డి నోటివెంట వెలువడిన వికారాన్ని ఏవగించుకుంటారు. ఈ 'మావిగన్' ప్రతిపాదన తర్వాత ఇటీవలి కాలంలో ఎప్పుడూ చూడనంతగా జగన్‌రెడ్డిపై ట్రోలింగ్ జరగడాన్ని చూస్తున్నాం. జగన్ అండ్ కోను పిచ్చివాళ్ల సమూహంగా సోషల్ మీడియాలో చిత్రిస్తూ ట్రోలింగ్ జరిగింది. జగన్‌రెడ్డి రోత మీడియా సంగతి చెప్పే పనేలేదు. అందరి నోటా 'మావిగన్' మాటే అంటూ ఆత్మవంచనకు పాల్పడ్డారు. ఈ ఆలోచనే మేలు అని మేధావులు, ఆర్థికవేత్తలు అభిప్రాయపడుతున్నారని నమ్మబలికించే ప్రయత్నం చేస్తున్నారు. మహా నగరాలతో 'మావిగన్' పోటీ పడుతుందని ప్రచారం కూడా మొదలెట్టారు. పార్టీ అధినేతలు నోరు జారినా, ఆచరణ సాధ్యం కాని ప్రతిపాదనలు వారి నోటి వెంట వెలువడినా అదెలా సాధ్యమని వారించిన నాయకులను, సలహాదారులను ఎందరినో చూశాం. ఒక్క జగన్‌రెడ్డి విషయంలోనే ఇందుకు విరుద్ధంగా జరుగుతోంది. తనతో విభేదించే వారిని జగన్‌రెడ్డి ఇష్టపడరేమో తెలియదు. లేదా సొంత బుర్రతో ఆలోచించడాన్ని ఆ పార్టీ నేతలు మరచిపోయారేమో తెలియదు. బుద్ధి, జ్ఞానం ఏ మాత్రం ఉన్నా రాజధాని విషయంలో తలదూర్చడం ఎందుకు అని సలహా ఇవ్వాలి. అలా కాకుండా 'మావిగన్' అనే పిచ్చి ప్రతిపాదనను సమర్థించాలనుకోవడం చూస్తే జగన్‌రెడ్డి చుట్టూ అనుకూల శత్రువులు దడి కట్టారా? అన్న అనుమానం కలుగుతుంది.

## బాసర మాస్టర్ ప్లాన్‌కు సీఎం రేవంత్ ఓకే

మొదటి పేజీ తరువాయి

ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా కఠిన నిబంధనలు అమలు చేయాలని స్పష్టం చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో ఆలయ పరిసరాల్లో ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు జరగకుండా నియంత్రణలు ఉండాలని సీఎం పేర్కొన్నారు. భక్తులకు సౌకర్యాలు కల్పిస్తూ, ఆలయాన్ని అభివృద్ధి చేసే దిశగా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశంచేశారు. బాసర ఆలయ అభివృద్ధిపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బాసర ఆలయ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను సీఎంకు అధికారులు వివరించారు. మాస్టర్ ప్లాన్‌పై అధికారులకు పలు సూచనలు చేశారు సీఎం. ఆలయ అభివృద్ధి అద్భుతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భక్తుల విశ్వాసాలను గౌరవిస్తూ, శాస్త్ర ప్రకారం ఆలయ అభివృద్ధి ఉండాలని సూచించారు. భవిష్యత్తు అవసరాలను, రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాలమైన రోడ్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆలయ పరిసరాల్లో ఈవీ వాహనాలను మాత్రమే వినియోగించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా నిబంధనలు కఠినతరం చేయాలని ఆదేశించారు. తిరుమల తరహాలో అన్ని ఆలయాల పరిసరాల్లో ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు జరగకుండా నిబంధనలు ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సమావేశానికి మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంతరావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ నెల 6న బాసర ఆలయ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. రూ.225 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు.

## ఆరు గ్యారంటీలు అమలైనట్లు నిరూపిస్తే రాజీనామాకు సిద్ధం:

మొదటి పేజీ తరువాయి

హుజూరాబాద్ గ్రామీణం: రాష్ట్రంలోని ఏ గ్రామంలోనైనా ఆరు గ్యారంటీలు అమలు చేసినట్లు నిరూపిస్తే తన పదవికి రాజీనామా చేస్తానని, అమలు కాలేదని తాను నిరూపిస్తే ముఖ్యమంత్రి పదవి నుంచి దిగిపోతారా? అని సీఎం రేవంత్‌రెడ్డికి.. కేంద్ర మంత్రి బండి సంజయ్ సవాల్ విసిరారు. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం సిర్సపల్లి శివారులో ప్రతిపాదిత డంపింగ్ యార్డు స్థలాన్ని శనివారం ఆయన స్థానిక భాజపా నాయకులు, గ్రామస్థులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రికి దమ్ముంటే తన సవాల్‌ను స్వీకరించాలన్నారు. గతంలో బిహార్, దిల్లీ, మహారాష్ట్ర, హరియాణా ఎన్నికలకు రేవంత్‌రెడ్డి స్టార్ క్యాంపెయినర్‌గా వెళ్లారని, తెలంగాణలో ఆరు గ్యారంటీలు అమలు చేస్తున్నామని చెప్పడంతో అక్కడి ప్రజలు వాస్తవాలు తెలుసుకొని కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టారన్నారు. ఇప్పుడు కేరళలోనూ అలాగే ప్రచారం చేస్తున్నారని, డబ్బు మూటలు పంచడానికే ముఖ్యమంత్రి కేరళ వెళ్లారని ఆరోపించారు. అక్కడి ప్రజలు, మీడియా తెలంగాణలో పర్యటిస్తే ఆరు గ్యారంటీల అమలుపై వాస్తవాలు తెలుస్తాయన్నారు. అబద్ధాలు ఆడటంతో రేవంత్‌రెడ్డికి ఆస్కార్ కంటే పెద్ద అవార్డు ఇవ్వాలని ఎద్దేవా చేశారు. డంపింగ్ యార్డు ఏర్పాటును అప్పటి భారాస ప్రభుత్వం ప్రతిపాదించగా, ప్రస్తుత కాంగ్రెస్ సర్కారు అమలు చేస్తోందని అన్నారు.

## డొనాల్డ్ ట్రంప్ చెప్పినట్లే కేంద్రం పాలన: మహేశ్‌కుమార్ గౌడ్

మొదటి పేజీ తరువాయి

ఆదిలాబాద్ అర్బన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పినట్లు కేంద్ర ప్రభుత్వం నడుస్తోందని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌గౌడ్ ధ్వజమెత్తారు. శనివారం ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాకేంద్రాలకు వచ్చిన ఆయన డీసీసీ కార్యవర్గ సమావేశాల్లో మాట్లాడారు. భాజపా, ఆర్ఎస్ఎస్, వీహెచ్‌పీ సంస్థలు దేవుడి మీద ప్రమాణం చేస్తూ ఆ దేవుడినే మోసం చేస్తున్నాయని విమర్శించారు. ఎన్నికలు వచ్చినపుడు శ్రీరాముడు, ఆంజనేయుడు గుర్తుకు వస్తారా?అని ప్రశ్నించారు. ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా.. దేశానికి తీరని ద్రోహం చేస్తున్నారని మండిపడ్డారు. ఇంధన ధరలను పెంచి ప్రజలపై భారం మోపుతున్నారన్నారు. భాజపా మతం పేరుతో ఓట్లు అడిగితే కాంగ్రెస్ పార్టీ విద్య, వైద్యం, వ్యవసాయం, అభివృద్ధి పేరుతో ఓట్లు అడుగుతుందన్నారు.

మరోవైపు రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన భారాస పనైపోయిందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో రూ.లక్ష కోట్లు దోచుకుని కేసీఆర్ ఫామ్ హౌజ్‌కే పరిమితమయ్యారని విమర్శించారు. కేటీఆర్, హరీశ్‌రావు కుర్చీ కోసం కొట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ 101 సీట్లు సాధిస్తుందని జోస్యం చెప్పారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో గెలిచి రాహుల్‌గాంధీ ప్రధాని అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఖానాపూర్ మున్సిపల్ ఛైర్మన్ ఎన్నిక వాయిదా

మొదటి పేజీ తరువాయి

ఖానాపూర్: నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపల్ ఛైర్మన్ ఎన్నిక ఆదివారానికి వాయిదా పడింది. ఛైర్మన్ ఎన్నిక సందర్భంగా చేతులు ఎత్తే క్రమంలో కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అధికారులతో ఎమ్మెల్యే బొజ్జు, కాంగ్రెస్ కౌన్సిలర్లు వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలోనే సమావేశం నుంచి ఎమ్మెల్యే బయటకు వెళ్లిపోయారు. మరోవైపు మున్సిపల్ కార్యాలయం ఎదుట భాజపా, బీఆర్ఎస్ సభ్యులు ఆందోళనకు దిగారు. ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అధికారులను ఆయన బెదిరిస్తున్నారని ఆక్షేపించారు.

ఖానాపూర్ మున్సిపాలిటీలో మొత్తం 12 కౌన్సిలర్ స్థానాలు ఉన్నాయి. ఇటీవల ఎన్నికల్లో బీఆర్ఎస్ 4, భాజపా 4, కాంగ్రెస్ 3, స్వతంత్రులు ఒకరు గెలుపొందారు. స్వతంత్ర అభ్యర్థి, ఎక్స్ అఫీషియో ఓటుతో కాంగ్రెస్ బలం ఐదుకు చేరింది. ముందుగా ఛైర్‌పర్సన్ ఎన్నిక వేళ భాజపా అభ్యర్థి మౌనిక పేరును అధికారులు ప్రతిపాదించారు. దీనిపై ఎమ్మెల్యే బొజ్జు అభ్యంతరం వ్యక్తం చేశారు. ముందుగా భాజపా అభ్యర్థి పేరు ఎలా ప్రతిపాదిస్తారంటూ ఆందోళనకు దిగారు. ఈ గందరగోళం నడుమే ఛైర్మన్ ఎన్నికను అధికారులు ఆదివారానికి వాయిదా వేశారు.

## గజ్వేల్ ఘటన..

### రేవంత్‌రెడ్డి ఆదేశాలతోనే: హరీశ్

మొదటి పేజీ తరువాయి

గజ్వేల్: గజ్వేల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోకి డీసీసీ అధ్యక్షురాలు, కాంగ్రెస్ శ్రేణులు ర్యాలీగా వెళ్లారు. ఆఫీసులో సీఎం రేవంత్‌రెడ్డి ఫొటో పెట్టి, కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా నినాదాలు చేశారు. ఈ ఘటనను మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. ఇది ముమ్మాటికీ సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతోనే జరిగిందన్నారు. ప్రజాస్వామ్యంపై సీఎం చేయించిన దాడిగా పేర్కొన్నారు. ఈ దాడిని పోలీసులు ఎందుకు అడ్డుకోలేదని ప్రశ్నించారు. క్యాంపు ఆఫీసుపై దాడులు చేస్తుంటే శాంతిభద్రతలు ఉన్నట్లా.. లేనట్లా? అని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాలపై దాడులు జరగడం సిగ్గుచేటని మండిపడ్డారు.

## రాజ్యాంగ సంస్థలు స్వతంత్రంగా పనిచేయాలి: జస్టిస్ బీవీ నాగరత్న

మొదటి పేజీ తరువాయి

ప్రజాస్వామ్య పాలనను పరిరక్షించడానికి.. భారత ఎన్నికల సంఘం , కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్..తదితర రాజ్యాంగ సంస్థలు స్వతంత్రంగా పనిచేయాలని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బీవీ నాగరత్న అన్నారు. ఎన్నికల సంఘంతో పాటు ఇతర కేంద్ర సంస్థలు కూడా రాజకీయాలకు అతీతంగా.. స్వయంప్రతిపత్తితో పని చేయడం ముఖ్యమన్నారు. పట్నాలోని చాణక్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న జస్టిస్ బీవీ నాగరత్న మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ జవాబుదారీతనాన్ని పర్యవేక్షించడానికి ప్రత్యేక సంస్థలను ఏర్పాటు చేశారని న్యాయమూర్తి పేర్కొన్నారు.

### ఎన్నికల నిర్వహణ

దేశంలో ఎన్నికలు నిర్వహించడం అనేది ఒక రొటీన్ పని మాత్రమే కాదని..దేశం ముందుకు వెళ్లడానికి చేపట్టే ప్రక్రియ అని న్యాయమూర్తి పేర్కొన్నారు. ఆ ప్రక్రియపై ఈసీ నియంత్రణ కలిగి ఉండాలన్నారు.

## సీఐడీ విచారణకు హాజరైన ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి సీఐడీ విచారణకు హాజరయ్యారు. ఈ ఏడాది జనవరి 29న హుజూరాబాద్‌లో సమ్మక్క జాతర వేళ గొడవ చోటుచేసుకుంది. పోలీసుల విధుల్లో అడ్డంకి, దూషణలు, మతవిద్వేష వ్యాఖ్యలు చేసినట్లు కౌశిక్‌రెడ్డిపై కేసు నమోదు అయింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కేసును సీఐడీకి అప్పగించింది. కౌశిక్‌రెడ్డితో పాటు ఆయన భార్య శాలినిరెడ్డి హైదరాబాద్‌లోని సీఐడీ కార్యాలయానికి వచ్చారు.

## దక్షిణాది రాష్ట్రాలు లోక్‌సభ సీట్లు కోల్పోతాయనడం అవాస్తవం - మోదీ

మొదటి పేజీ తరువాయి

కేరళలో ఎల్‌డీఎఫ్ ప్రభుత్వానికి కౌంట్‌డౌన్ మొదలయ్యిందని, భాజపా నేతృత్వంలోని ఎన్డీయే అధికారంలోకి వస్తుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. పథనంథిట్టలోని తిరువళ్ల మున్సిపాలిటీలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో మాట్లాడిన ఆయన.. తమ పార్టీ అధికారంలోకి వస్తే ఈశాన్య రాష్ట్రాల్లో మాదిరిగా అభివృద్ధి ప్రాజెక్టులు చేపడతామన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతల తీరుపై మండిపడ్డ ఆయన.. పశ్చిమాసియా అంశంపై భయాన్ని సృష్టించే వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. జనాభా నియంత్రణ వల్ల దక్షిణాది రాష్ట్రాలు లోక్‌సభ సీట్లను కోల్పోతాయని వస్తోన్న వాదనలు అవాస్తవమన్నారు.

### రైల్వే ప్రాజెక్టును వదిలేశారు: మోదీ

కేరళలో శబరిమల రైల్వే ప్రాజెక్టు కొత్త అవకాశాలను తీసుకురాగలదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇది శబరిమలకు ప్రత్యక్ష అనుసంధానాన్ని మెరుగుపరుస్తుందని.. స్థానిక వ్యాపారాలకు కొత్త ఊపునిస్తుందని చెప్పారు. యువతకు కొత్త ఉపాధి మార్గాలను తెరుస్తుందని వివరించారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును అసంపూర్తిగా వదిలేసిందని విమర్శించారు. భాజపా డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇలాంటి అడ్డంకులన్నీ తొలగిపోతాయన్నారు.

## భారత్ వస్తున్న ఇరాన్ చమురు

మొదటి పేజీ తరువాయి

వాస్తవంగా శనివారంనాటికి గుజరాత్‌లోని వడినార్‌కు చేరుకోవాల్సి ఉంది. అయితే మళ్లీ ఇప్పుడు చైనాలోని 'డోంగ్యింగ్' గమ్యస్థానంగా ఉందని మీడియా కథనాలు పేర్కొన్నాయి. "నౌకలోని ఆటోమేటిక్ ఐడెంటిఫికేషన్ సిస్టమ్ (ఏఐఎస్) ట్రాన్స్‌పాండర్ చూపిస్తున్న గమ్యస్థానమే అంతిమమని చెప్పలేం. ప్రయాణ సమయంలో అది ఎప్పుడైనా మారే అవకాశం ఉంటుంది" అని కొందరు పేర్కొన్న సంగతి తెలిసిందే.

'బాబ్ అల్ మాండెబ్' ఇరాన్ నెక్ట్స్ టార్గెట్ కానుందా..? ఆ పోస్టుకు అర్థం ఏంటి..?

మార్చి 4న ఖర్గ్ ద్వీపం వద్ద ట్యాంక్‌లోకి చమురు లోడింగ్ చేశారని.. ఇందులో దాదాపు 6,00,000 బ్యారెళ్ల చమురు ఉండొచ్చని సమాచారం. గతంలో భారత్ (×అంఖ్యు).. ఇరాన్ చమురుకు ప్రధాన కొనుగోలుదారుగా ఉండేది. ఒకానొక సమయంలో మొత్తం చమురు దిగుమతుల్లో ఇరాన్ వాటా సుమారు 11.5 శాతంగా ఉండేది. 2018లో భారత్ రోజుకు సుమారు 5,18,000 బ్యారెళ్ల ఇరాన్ చమురును దిగుమతి చేసుకోగా.. మే 2019 నాటికి అది రోజుకు 2,68,000 బ్యారెళ్లకు తగ్గింది. ఆ తర్వాత, ఇరాన్‌పై అమెరికా ఆంక్షల కారణంగా ఆ దేశం నుంచి చమురు దిగుమతులు పూర్తిగా తగ్గిపోయాయి.

## దేశానికి ఫ్యూచర్ సిటీ అమరావతి

మొదటి పేజీ తరువాయి

**చట్టబద్ధతతో అజేయం**

అమరావతికి పార్లమెంటులో చట్టబద్ధత రావడంతో ఇక భవిష్యత్తులో దీనిని ఎవరూ ఏమీ చేయలేరని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. అన్ని విధాలా సహకరించిన ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షాకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో ఓట్లు పొంది ఎంపీలుగా గెలిచిన వారు రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరించడం దారుణమని, జగన్ సూచనల మేరకే వైసీపీ ఎంపీలు అమరావతి నాశనానికి ప్రయత్నించారని మండిపడ్డారు.

**అమరావతి ప్రస్థానం**

విభజన కష్టాల్లో ఉన్నప్పుడు 29 వేల మంది రైతులు 34 వేల ఎకరాల భూమిని రాజధాని కోసం ఇచ్చారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. సింగపూర్ సహకారంతో మాస్టర్ ప్లాన్ రూపొందించి, అభివృద్ధిలో రైతులను భాగస్వాములను చేస్తూ ల్యాండ్ పూలింగ్ తెచ్చామని తెలిపారు. గత పాలకులు అమరావతిని ఎడారి, శ్మశానమని అవహేళన చేస్తూ కుట్రలు పన్నారని, ప్రపంచ బ్యాంకుకు లేఖలు రాసి బ్రాండ్ దెబ్బతీశారని విమర్శించారు.

**భవిష్యత్ నగరం**

అమరావతి దేశానికే ఒక ఫ్యూచర్ సిటీగా మారుతుందని, ఇది విద్య, ఉద్యోగాలకు నెర్వ్ సెంటర్ అని సీఎం అభివర్ణించారు. అమరావతితో పాటు విశాఖ, తిరుపతి వంటి ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నామని, గూగుల్, ఆర్సెలార్ మిట్టల్ వంటి సంస్థలు వస్తున్నాయని తెలిపారు. 2047 నాటికి ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యమని, దానికి అమరావతి చోదక శక్తిగా నిలుస్తుందని వివరించారు.

**వైసీపీ వికృత రాజకీయం**

పార్లమెంటు చట్టం చేసినా వైసీపీ నేతలు ఇంకా అహంకారం ప్రదర్శిస్తున్నారని చంద్రబాబు విమర్శించారు. మూడు ముక్కలాటలతో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని, పెట్టుబడిదారులను బెదిరించి తరిమివేయడం నీచమని అన్నారు. తుగ్లక్ పాలనతో రాజధానిని పదే పదే మారుస్తామనడం రాజ్యాంగాన్ని అవహేళన చేయడమేనని, ప్రజలకు నష్టం కలిగించే వారిని చరిత్ర క్షమించదని ఆయన హెచ్చరించారు.

**కేంద్రం సహకారం**

డబుల్ ఇంజన్ సర్కారుతో ఏపీకి రావాల్సిన నిధులు వస్తున్నాయని, పోలవరం, అమరావతి, రైల్వే జోన్ వంటి హామీలను సాధించుకుంటున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రస్తుతం రాజధానిలో 56 వేల కోట్ల విలువైన పనులు జరుగుతున్నాయని, 2028 నాటికి ప్రధాన పనులు పూర్తి చేసి, 2029లో ప్రధాని మోదీతో ప్రారంభింపజేస్తామని చెప్పారు.

# డా.బాబూ జగ్జీవన్ రామ్ కి గారికి భారతరత్న ఇవ్వాలి

- ఘనంగా జగజ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు
- పల్లి శ్రీను గ్రీనింగ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్, చింతలపూడి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు



గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్

స్వాతంత్ర సమరయోధుడు భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగజ్జీవన్ రామ్ కి భారతరత్న ప్రకటించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఈ సందర్భంగా పల్లి శ్రీను మాట్లాడుతూ... బాబు జగజ్జీవన్ రామ్ దేశ స్వాతంత్రం కోసం గాంధీజీ నాయకత్వంలో చిన్న వయసులోనే పోరాటం చేసి జైలుకెళ్లాడని, అంతేకాకుండా దేశ రాజకీయాల్లో ఆయన పాత్ర ఎంతో చారిత్రాత్మకమైన పాత్ర పోషించారని అన్నారు. శాసన సభ్యులుగా క్యాబినెట్ మంత్రిగా కేంద్రమంత్రిగా అనేక శాఖలకు పనిచేసి ఆ శాఖలకే వన్నెతెచ్చిన నాయకుడు బాబూజీ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు జయరాజు,పంతం ప్రసాద్,నాయకులు తోమంద్రు మల్లయ్య,రవి కుమార్,రామారావు,ప్రసాద్, బాలాజీ, రాంబాబు, మల్లి, బుల్లారవి,నాగేంద్ర, జేమ్స్, మండల పరిధిలోని యువత,దళిత నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు చంద్రప్పకు ఘనంగా జన్మదిన వేడుకలు



శ్రీకాళహస్తి, ఏప్రిల్ 5, గాయత్రి వార్తలు: రిపోర్టర్: మునిరత్నం

భారతీయ జనతా పార్టీ తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షుడు డాక్టర్ చంద్రప్ప జన్మదినాన్ని సత్యవేడు నియోజకవర్గంలో బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు,యువ మోర్చా కార్యకర్తలు కలిసి డా.చంద్రప్పను మర్యాదపూర్వకంగా కలసి భారీ గజమాలతో సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి మునికృష్ణ, మండల అధ్యక్షుడు బాలాజీ తదితరులు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ డా. చంద్రప్ప పార్టీ అభివృద్ధికి చేసిన సేవలు స్ఫూర్తిదాయకమని కొనియాడారు.

# ఈస్టర్ శాంతి ర్యాలీ నిర్వహించిన పాస్టర్లు



గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్

వేలేరుపాడు మండలంలోని వివిధ ప్రాంతాలకు చెందిన పాస్టర్లు ఆదివారం ఈస్టర్ పండుగ సందర్భంగా శాంతి ర్యాలీ నిర్వహించారు. భూదేవిపేట నుండి వేలేరుపాడు ప్రధాన సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసుప్రభువు యొక్క గొప్పతనాన్ని తెలియజేస్తూ సందేశం ఇచ్చారు. ఉదయం నుండి పలు చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

## రాజధానిపై వైకాపాకు స్పష్టత లేదు.. మావిగన్ అంటే నవ్వుతున్నారు: ఎంపీ వేమిరెడ్డి

మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం అండగా ఉందని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు.
“కృష్ణాపురం వద్ద తమిళనాడు మత్స్యకారులు 4 బోట్లు తీసుకెళ్లారు. మన మత్స్య సంపద తీసుకుపోతున్నారని జాలర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీఎం చంద్రబాబు రెండు బోట్లు ఇప్పించారు. మరో రెండింటిని తమిళనాడు నుంచి తెప్పించారు. త్వరలో తిరుపతికి ఒకటి, నెల్లూరుకు రెండు, బాపట్లకు ఒక బోటు ఇవ్వనున్నాం. ఏప్రిల్ 15 నుంచి జూన్ 15 వరకు వేటపై నిషేధం ఉంది”

# అమ్రాబాద్ ఎమ్ ఎమ్ ఆర్ గార్డెన్ లో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

- పార్టీ బలోపేతానికి అండగా ఉంటామని హామీ



గాయత్రి వార్తలు

అమ్రాబాద్ మండల్ కాంగ్రెస్ పార్టీ కి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ గౌడ్ గారు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సూచన మేరకు అమ్రాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా మన్ననూర్ గ్రామానికి చెందిన శ్రీ అబ్దుల్ రహీమ్ ను నియమించినట్లు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మండలం లోని ముఖ్య కార్యకర్తలతో నూతనంగా ఎన్నిక కాబడిన అధ్యక్షులు అబ్దుల్ రహీం గారు చర్చ గోష్టి మరియు సీనియర్ల సూచనలు స్వీకరించారు. రాబోవు కాలంలో కాంగ్రెస్ పార్టీని మండలంలో బలోపేతం చేయడానికి ప్రణాళికను రూపొందించడానికి పెద్దల సలహాలను సహచరుల ఆలోచనలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఇంచుమించు మండల సీనియర్ కార్యకర్తలు హాజరయ్యారు. పంబలి బుచ్చయ్య, సంపు వెంకటరమణ గతంలో మండల అధ్యక్షులుగా ఉన్న హరి నారాయణ గౌడ్, అచ్చంపేట మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు వెంకటయ్య, గారు ఉమామహేశ్వర దేవస్థానం పాలకమండలి సభ్యులు తిరుపతయ్య గౌడ్, బాల్ లింగం, వెంకటేశ్వర్లు, సంతోష్ ఎన్ ఎస్ యు సభ్యులు, ఆనంద్ మరియు జూలూరు సత్యనారాయణ, ఉప సర్పంచ్ రాజారామ్ పూర్తిస్థాయిలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే వంశీకృష్ణగారి సహకారంతో అమరాబాద్ మండలాన్ని అన్ని విధాలుగా బాగుపరుస్తానని రహీం తెలిపారు ముఖ్యంగా పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశ వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న అల్లాదుర్గం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డి

గాయత్రి వార్తలు

అందోల్ నియోజకవర్గం అల్లదుర్గ్ మండల పరిధిలోని రాంపూర్ గ్రామం లో బేగారి సుధాకర్ గారి ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశ వేడుకలకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన అల్లాదుర్గ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డి గారు,వారి చేతుల మీదుగా ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది తెలంగాణ ముఖ్యమంత్రి గౌరవనీయులు రేవంత్ రెడ్డి గారి నేతృత్వం లోని ప్రభుత్వం, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నేది గౌరవనీయులు దామోదర్ రాజనర్సింహ గారి ఆధ్వర్యంలో ప్రతి పేదవానికి సొంతింటి కల నిజం చేయాలనే లక్ష్యంతో “ఇందిరమ్మ ఇళ్లు” పథకాన్ని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ముందుకు తీసుకెళ్తోంది- ఇందిరమ్మ రాజ్య పాలన ప్రియమైన తెలంగాణ సోదర సోదరీమణులకు,అందరికీ ఆత్మగౌరవంతో కూడిన నివాసం ఉండాలన్నదే మన ప్రభుత్వ సంకల్పం. గతంలో ఇందిరా గాంధీ గారు పేదల కోసం ఇళ్లు నిర్మించిన స్ఫూర్తితో, నేడు మన రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే అవకాశాన్ని కల్పిస్తున్నాం సొంత స్థలంలో ఇల్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం తరపున ?5 లక్షల ఆర్థిక సాయం అందించబడుతుంది అని శేషారెడ్డి గారు కొనిఅడారు సర్పంచ్ గోపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ సాయిలు,మాజి సర్పంచ్ వెంకట్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు సాయిలు,రగురం రెడ్డి, సంజీవ రెడ్డి, షరీఫ్,రాములు ,శ్రీను, ప్రవీణ్ గౌడ్, ప్రకాష్,నాయకులూ కార్యకర్తలు



పాల్గొన్నారు

# బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం: హుగ్గేల్లీ సర్పంచ్ పట్లోళ్ల విమల శ్రీనివాస్ రెడ్డి

గాయత్రి వార్తలు

భారత మాజీ ఉప ప్రధాని, అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలు వెలకట్టలేనివని, ఆయన ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని హుగ్గేల్లీ గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ విమల శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు.?ఆదివారం బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని జహీరాబాద్ మండలంలోని హుగ్గేల్లీ గ్రామ పంచాయతీ కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ విమల శ్రీనివాస్ రెడ్డి గారు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.సర్పంచ్ ప్రసంగంలోని బాబు జగ్జీవన్ రామ్ కేవలం ఒక వర్గానికి చెందిన



నాయకుడు కాదని, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, సమాజంలో సమానత్వం కోసం నిరంతరం పోరాడిన గొప్ప ఆదర్శ నేత అని కొనియాడారు.?కేంద్ర మంత్రిగా, పార్లమెంట్ సభ్యుడిగా మరియు ఉప ప్రధానిగా ఆయన చేపట్టిన బాధ్యతలు, తీసుకువచ్చిన సంస్కరణలు నేటికీ దేశాభివృద్ధికి తోడ్పడుతున్నాయని గుర్తు చేశారు.?స్వాతంత్ర్య సమరయోధుడిగా: దేశ స్వాతంత్ర్య పోరాటంలో చురుగ్గా పాల్గొని, దేశ విముక్తి కోసం ఆయన పడిన శ్రమను ఈ తరం యువత స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు.??ఈ వేడుకలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు మరియు యువకులు పాల్గొన్నారు. అందరూ కలిసి బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళు లర్పించి, ఆయన నినాదాలను స్మరించుకున్నారు.

# బడుగు బలహీన వర్గాల దిక్సూచి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆ మహనీయునికి ఘన నివాళి

గాయత్రి వార్తలు

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రావు 119వ జయంతి సందర్భంగా పెబ్బేరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సుభాష్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన సేవలు స్మరించుకుంటూ దేశంలో వ్యవసాయ రంగం హరిత విప్లవానికి నాంది పలికారని కార్మిక శాఖ మంత్రిగా నూతన కార్మిక చట్టాలను సవరించే దిశగా కార్మికులకు 8 పని గంటల చట్టం తీసుకువచ్చారని గుర్తు చేశారు.ఇట్టి కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి,ఎస్సీ సెల్ నాయకులు గంధం రాజశేఖర్,కౌన్సిలర్లు జమ్ములమ్మ,భాగ్యలక్ష్మి శివ,శివ సాయి,తాటికొండ కృష్ణ,పర్వీన షకీల్,జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు రంజిత్ కుమార్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, డైరెక్టర్ రామన్ గౌడ్,వెంకటేష్



బురమోని రాములు యాదవ్,వినయ్, నరసింహ గౌడ్,భాను ప్రకాశ్ రెడ్డి రంగం నరసింహ,సిద్ధి అశోక్ రాజు ఉత్తమ్,భగవంతు,తిరుపతయ్య, కిరన్,సాయి, మాలిక్, గడ్డమీది రాములు, తదితరులు పాల్గొన్నారు.

# పలు శుభకార్యాల్లో పాల్గొన్న ఇనగాల వెంకట్రామ్ రెడ్డి

- డీసీసీ అధ్యక్షులు కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి

గాయత్రి వార్తలు

ఆదివారం హన్మకొండ జిల్లాలో జరిగిన పలు వివాహ మరియు శుభకార్యాలకు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు మరియు వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి హాజరయ్యారు. ఆత్మకూరుకు చెందిన ఉప్పుల రాజేష్ కుమార్ కుమార్తె ‘సారీ ఫంక్షన్’ మరియు కుమారుని ‘దోతి ఫంక్షన్’ వేడుకలకు



ఆత్మకూరులోని జి.ఎస్.ఆర్ ఫంక్షన్ హాల్‌లో హాజరయ్యారు.ఈ సందర్భంగా చిన్నారులను నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు.నడికూడ మండలం, కంటాత్మకూర్ నడికూడ మండలం కంటాత్మకూర్ గ్రామానికి చెందిన మేకల మొగిలి కుమారుని వివాహ రిసెప్షన్ వేడుకకు వారి స్వగృహంలో హాజరయ్యారు.నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

గాయత్రి వార్తలు

06-04-2026

# డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్ కు ఘనంగా నివాళులు

### – ఆర్టీసీ విజయవాడ జోనల్ వైస్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు

**గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్**

సామాజిక సమానత్వం కోసం వెనుకబడిన వర్గాల కోసం పోరాడిన గొప్ప దార్శనికుడు డా.బాబూ జగజ్జీవన్ రామ్ అని ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు కొనియాడారు.. ఆదివారం డా.బాబూ జగజ్జీవన్ రామ్ గారి 118 వ జయంతిని పురస్కరించుకుని ఫైర్ స్టేషన్ సెంటర్లోని ఓవర్ బ్రిడ్జి వద్ద ఉన్న డా.బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు..ఈ సందర్భంగా రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ అత్యంత పేదరికంలో జన్మించి అకుంఠిత దీక్షతో, అత్యున్నత స్థాయికి ఎదిగిన మహానాయకుడు, సంక్షేమ రాజ్యం కోసం విశేష కృషి చేసిన మాజీ ఉప ప్రధాని, కార్మికుల పక్షపాతి డాక్టర్ జగజీవన్ రామ్ అని, స్వాతంత్ర్య సమర యోధుడిగా, సంఘ సంస్కర్తగా తన పరిపాలనా దక్షత తో అఖండ భారతావనికి విశేష



సేవలందించిన మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ 118 వ జయంతిని పురస్కరించుకొని ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ తరపున ఆ గొప్ప యోధుడికీ ఘనంగా నివాళులు అర్పిస్తున్నాము.. వారికి ఇవే మా నమస్సుమాంజలి.. వారి యొక్క ఆశయాలను మనమందరం కూడా ముందుకు తీసుకెళ్ళాలి.. వారి ఆశయ సాధన కోసం పనిచేయాలని వారి జయంతి సందర్భంగా జనసేన పార్టీ నుండి పవన్ కళ్యాణ్ తరఫున అణగారిన వర్గాల వారి తరపున వారికి ఘన నివాళులు అర్పించారు.. ఆయన చూపిన మార్గం నేటి తరానికి మార్గదర్శకం.. సమాజంలో ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలు కల్పించే దిశగా ఆయన ఆలోచనలు ఇప్పటికే ప్రాసంగికమని తెలిపారు.. జనసేన పార్టీ ఎప్పుడు సామాజిక న్యాయం కోసం కట్టుబడి ఉంటుందని మా నాయకుడు పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు.. జగజ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలు అమూల్యమైనవి.. అణగారిన వర్గాల హక్కుల సాధన, సామాజిక న్యాయం కోసం బాబు జగజ్జీవన్ రామ్ చేసిన పోరాటం చిరస్మరణీయం అన్నారు..ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, దళిత నాయకులు కాపుదాసి రవి, పల్లి విజయ్, కలపాల రవి, జంజు మోజెష్, మేతర అజయ్ బాబు, పొలిమేర హరి కృష్ణ,మేతర అశోక్, గరికీముక్కు ఆంజనేయులు, పెద్దాడ రమణ, లక్కపోగు రవీంద్ర, మాలిక్, మెండ విజయ్, వాసే లహర్, పలివెల చంటి, అనుపనూరి పున్నయ్య తదితర ఎస్సీ నాయకులు, జనసేన ఏలూరు నగర అధ్యక్షులు వీరంకి పండు, మరియు వివిధ హోదాల్లో ఉన్న కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు..

# శ్రీకాళహస్తిలో జగ్జీవన్ రాం జయంతి వేడుకలు ఘనంగా

**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 5, గాయత్రి వార్తలు :రిపోర్టర్ : రంజిత్**






పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో మాజీ ఉప ప్రధానమంత్రి జగ్జీవన్ రాం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు గేడిపూడి విజయ్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు మీడియాతో మాట్లాడుతూ జగ్జీవన్ రాం స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రముఖ సంఘ సంస్కర్త, ప్రతిభావంతమైన రాజకీయవేత్త అని కొనియాడారు. బీహార్ రాష్ట్రానికి చెందిన ఆయన వెనుకబడిన వర్గాల నుంచి ఎదిగి, “బాబూజీ”గా ప్రజల్లో విశేష గౌరవం పొందారని తెలిపారు. భారత పార్లమెంటులో నాలుగు దశాబ్దాలపాటు వివిధ కీలక పదవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా సేవలందించిన మహానుభావుడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి దేవస్థానం బోర్డు సభ్యులు గాదిపాకుల గోపీనాథ్, గుర్రప్ప శెట్టి, కంట రమేష్, కాస్రం రమేష్, 19వ వార్డు అధ్యక్షుడు జి. మధు, పట్టణ కార్యదర్శి మున్నంగి కార్తీక్, చింత వెంకట్, దావల రాజేష్, టౌన్ బ్యాంక్ చైర్మన్, సభ్యులు, వెంకటసుబ్బయ్య, మైనార్టీ నాయకులు, టీడీపీ మహిళా నాయకురాలు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# విశ్వబ్రాహ్మణుల ప్రగతికి నిరంతర కృషి: డా. దశరథాచారి

**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 5, గాయత్రి వార్తలు :రిపోర్టర్ : రంజిత్**

పట్టణంలోని పిచ్చాటూరు రోడ్డులో ఉన్న వీరబ్రహ్మంగారి దేవస్థానంలో విశ్వబ్రాహ్మణ నాయకులు, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ డా. గుమ్మడిపూడి దశరథాచారిని ఘనంగా సన్మానించారు. ఈ సమావేశానికి ఎం. చంద్రచారి అధ్యక్షత వహించగా, బి. వెంకయ్య చారి, బి. రేణుకాదేవి, యు. ఆనందాచారి, మంతుల నాగేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. దశరథాచారి మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణుల సంక్షేమం కోసం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పలు పథకాలు అమలు చేస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా పీఎంఈజీపీ (గ్రావీజు-ఊా) పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమల స్థాపనకు సబ్సిడీతో సహాయం అందిస్తోందన్నారు. తయారీ రంగానికి రూ.50 లక్షల వరకు, సేవారంగానికి రూ.20 లక్షల వరకు రుణ సదుపాయం లభిస్తుందని వివరించారు. ఈ పథకానికి ఖాదీ గ్రామీణ పరిశ్రమల కమిషన్, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ పరిశ్రమల బోర్డు, జిల్లా పరిశ్రమల శాఖలు సంయుక్తంగా అమలు చేస్తున్నాయని తెలిపారు. అలాగే కోయబొమ్మలు, స్వర్ణకారులు, కలంకారి, ఎంబ్రాయిడరీ, హస్తకళల రంగాల్లో పనిచేసే కళాకారులు భారత చేనేత మరియు హస్తకళల శాఖ ద్వారా గుర్తింపు కార్డులు పొందవచ్చని సూచించారు. ఎంఎస్ఎంఈ సీడీపీ (మీవీజు-జణూ) వంటి క్లస్టర్ డెవలప్మెంట్ కార్యక్రమాల ద్వారా అభివృద్ధి సాధించవచ్చని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ విశ్వబ్రాహ్మణుల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని డా. దశరథాచారి తెలిపారు. గ్రామస్థాయి నుంచి కేంద్ర స్థాయి వరకు విశ్వబ్రాహ్మణుల ప్రగతికి చర్యలు



తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పెంటర్లు, స్వర్ణకారులు, కోయబొమ్మల కళాకారులు, ఇనుప పనివారు, రైతులు, వ్యాపారవేత్తలు మరియు విశ్వబ్రాహ్మణ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా జరిగింది.

# క్రియాశీలక సభ్యుని కుటుంబానికి జనసేన భీమా సాయం కొట్టే సాయి ప్రసాద్ పరామర్శ

**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 5, గాయత్రి వార్తలు :రిపోర్టర్ : రంజిత్**



శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడు బుర్రా చైతన్య కాంత్ సతీమణి బుర్ర ప్రియాంక ఇటీవల మరణించడం విషాదకరం. ఈ నేపథ్యంలో వారి కుటుంబానికి పార్టీ తరఫున ప్రమాద భీమా చెక్కును మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి అందజేశారు. ఈ విషయం తెలుసుకున్న జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి, శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ స్వయంగా బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి దుఃఖంలో పాలుపంచుకుంటూ, జనసేన పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా పాల్గొని కుటుంబానికి సాంత్వన తెలిపారు.

# ఘనంగా జగజ్జీవన్ రావు 118 వ జయంతి వేడుకలు

**గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్**

బాబు జగజీవన్ రామ్ 118 వ జయంతి జంగారెడ్డిగూడెం పట్టణంలో నవ చైతన్య అంబేద్కర్ యువజన సంఘం, స్థానిక ఎస్సీ పేట 6, 7, 8 వార్డులు, ఎస్సీ పేట యువకులు, పెద్దలు, దళిత ఉద్యోగుల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ పోలవరం ఏఎంసీ చైర్మన్ జెట్టి గురునాధరావు, మాజీ సొసైటీ అధ్యక్షులు పరిమి సత్తిపండు,మాజీ జెడ్పిటిసి సభ్యులు ముప్పిడి శ్రీనివాసరావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు, దళిత హక్కుల దండోరా అధ్యక్షులు లాగు రవిబాబు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బొబ్బర రాజ్పాల్ కుమార్, మాజీ కౌన్సిలర్ నీకూరి కిషోర్, కనుమూరి లావణ్య, ప్రగడ సౌభాగ్యవతి, జంగారెడ్డిగూడెం సర్కిల్ ఇన్స్పెక్టర్ సుభాష్, జంగారెడ్డిగూడెం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వీరప్రసాద్ మరియు దళిత ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు అయినపర్తి వెంకటరత్నం, ప్రగడ నాగేశ్వరరావు, లాగు జయరాజ్ మాస్టర్, రఘు మాస్టర్, రాజా, శ్రీను, టి రామారావు, ఏ. ప్రభు ఎస్సీ పేట పెద్దలు చిడిపి వెంకట్, కొండపల్లి పండు,





మల్లిపూడి రవికుమార్, మద్దిపాటి శ్రీను, మనెల్లి గంగరాజు, కొండపల్లి ప్రభుదాసు, ఎస్సీ పేట యువకులు దున్న శివ, ముప్పిడి ఏలి,దిరిసిపోము సోమరాజు, మద్దిపాటి ఉదయ్, ముప్పిడి విష్ణు, డొక్కా లక్ష్మణ్ , కడిమి కిరణ్, అనుములంగ శ్రీను, ముప్పిడి నాగార్జున, ది రిసిపోము డూప్లే, మర్రి నాగరాజు, ఉర్లాపు రవి, నాగు, దోసూరి,దొర మామిడి వెంకట్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ కూన పాము వినయ్, కత్తి వసంత్ తదితర నాయకులు పాల్గొని పెద్ద ఎత్తున బాబు జగజీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పెద్దలందరూ మాట్లాడుతూ ఈ దేశ అభివృద్ధికి దళితుల అభ్యున్నతికి విశేషంగా కృషి చేసిన నాయకులు బాబు జగజీవన్ రామ్ అని ఆయనను కొనియాడారు భారత ప్రధానిగా కార్మిక మంత్రిగా రక్షణ మంత్రిగా ఆహార భద్రతా మంత్రిగా 50 సంవత్సరాలు సుదీర్ఘంగా కేంద్ర మంత్రిగా పనిచేసే ఈ దేశ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని ఆయనను కొనియాడారు. వివిధ పార్టీలకు చెందిన నాయకులు వివిధ వర్గాలకు చెందిన నాయకులు అందరూ పాల్గొని బాబు జగజీవన్ రామ్ విగ్రహానికి పూలమాలు వేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆరో వార్డులో గల బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి జంగారెడ్డిగూడెం సర్కిల్ ఇన్స్పెక్టర్ సుభాష్, జంగారెడ్డిగూడెం సబ్ ఇన్స్పెక్టర్ వీర ప్రసాదు గార్లు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# అకస్మాత్తుగా పిడుగు... ఆసుపత్రి మార్గంలోనే మృతి

**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 5, గాయత్రి వార్తలు :రిపోర్టర్ : రంజిత్**

ఏర్పేడు మండలం పరమరపల్లి గ్రామానికి చెందిన వి. కామరాజు పిడుగు బారినపడి మృతిచెందిన విషాద ఘటన చోటుచేసుకుంది. వ్యవసాయ పనుల నిమిత్తం శ్రీకాళహస్తి మండలం కలవగుంట పంచాయతీ పరిధిలోని కోట గ్రామానికి వచ్చిన ఆయనపై అకస్మాత్తుగా పిడుగు పడింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన కామరాజును స్థానికులు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా, మార్గమధ్యంలోనే ప్రాణాలు కోల్పోయారు. ఆకస్మికంగా జరిగిన ఈ ఘటనతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు శోకసంద్రంలో మునిగిపోయారు. ప్రాంతంలో విషాద వాతావరణం నెలకొంది.



# ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

### – జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు

**గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్**

ఏలూరు కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా సమీక్ష సమావేశంలో పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పోలవరం నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలు, పెండింగ్ ప్రాజెక్టులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే సమగ్రంగా ప్రస్తావించారు.ప్రజలకు మెరుగైన సేవలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఇంఛార్జి మంత్రి నాదెండ్ల మనోహర్, మంత్రి కొలుసు పార్థసారథి సూచించారు. ముఖ్యంగా రహదారులు, తాగునీరు, విద్య, వైద్య రంగాలలో అభివృద్ధికి ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. అలాగే ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా చర్యలు




తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పోలవరం నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేస్తేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి, జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్, ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ రెడ్డి అప్పల నాయుడు, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ జుత్తుగ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

***GAYATHRI VARTHALU Publisher, Editor and Owned by Maddineni Nageswara Rao,*** SVN Colony, Guntur, Andhra Pradesh - 522006. PRGI Reg No - APTEL/25/A1201 .. Cell No - 7386045673 ..... Printed At SUNDAY PRINTING PRESS, SVN Colony, Guntur, Andhra Pradesh - 522006 ..Cell No - 7386045673.